

అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం సందర్భంగా సోమవారం సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ నియోజకవర్గాల్లోని ఆలయాలు రామనామ స్మరణలో మార్మోగాయి. ఆయా ప్రాంతాల్లోని దేవాలయాల్లో రాముడి చిత్రపటాలు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలు, భజనలు, అన్నదానాలు, ఊరేగింపులతో ఆధ్యాత్మిక సంతరించుకుంది. పలు ప్రాంతాల్లో ఎల్‌ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేసి అయోధ్య శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించారు.

–సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ జోన్ల బృందం

అందరి బంధువయా.. అయోధ్య రామయ్య!



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని



శోభాయాత్రలో కార్పొరేటర్ మహేశ్వరిశ్రీహరి



సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానంలో..



తుకారాంగేట్‌లో ఏర్పాటు చేసిన మందిరం సెట్టింగ్



బండిమెట్‌లో అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్



అయోధ్య కరసేవకులు యోగేష్, మల్లికార్జున్ యాదవ్, జై యాదవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం



శాంతినగర్‌లోని రామాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు



అర్బన్ మనీ ఎంప్లాయ్స్ ఆధ్వర్యంలో ర్యాలీ



మహంకాళి దేవాలయం వద్ద పూజల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



లడ్డూలను పంపిణీ చేస్తున్న వెల్లాల రామ్మోహన్



శ్రీరాముడి ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని తిలకిస్తున్న భక్తులు



లాలాపేటలోని సీతారామాంజనేయ ఆలయంలో పూజలో పాల్గొన్న బండా కార్తీకరెడ్డి



శ్రీగిరి ప్రసన్న వెంకన్నస్వామి ఆలయంలో కల్యాణోత్సవం



సూర్యనగర్‌లో ఓ ఇంటి ముందు అయోధ్య గుడి ముగ్గు



శ్రీనివాసనగర్‌లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీజేపీ నాయకుడు మేకల సారంగపాణి



రాజస్తానీ సేవసంఘ్ ఆధ్వర్యంలో శోభాయాత్ర



సీతారాముల కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు



సీతారాముల వేషధారణలో చిన్నారులు సందడి



అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న సదా విష్ణురెడ్డి, సదా శ్రవణ్ రెడ్డి



పూజలో పాల్గొన్న సదాశివయాదవ్, చక్రధర్‌యాదవ్



పూజల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు ఈటల రాజేందర్



మారేడుపల్లిలోని అన్నదానంలో పాల్గొన్న శ్రీగణేశ్



రామాలయంలో పూజల్లో పాల్గొన్న మహేశ్వర్ రెడ్డి



సీతారాముల ఉత్సవమూర్తులను తీసుకువస్తున్న భక్తులు



అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక



బోయిగూడ ఓల్డ్ ఏజ్ హోమ్‌కు నిత్యావసరాల పంపిణీ



బోయిగూడ కట్టెల మండి ప్రాంతంలో దేవతామూర్తుల వేషధారణలో చిన్నారులు



కుందన్‌బాగ్ అపార్ట్‌మెంట్స్‌లో జరిగిన పూజల్లో మహిళలు



రెజిమెంటల్‌బజార్‌లో..



31 నంబర్ బస్టాప్ వద్ద..



బీఎన్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



శాంతినగర్ రామాలయం వద్ద అన్నదానం

భవన నిర్మాణ వ్యర్థాలు నేరుగా డంపింగ్ యార్డుకే : జెడ్సీ రవికిరణ్



మాట్లాడుతున్న జెడ్సీ రవికిరణ్

చిలకలగూడ: భవన నిర్మాణ వ్యర్థాలు బహిరంగ ప్రదేశాల్లో వేసినా, నిబంధనలు ఉల్లంఘించినా జరిమానా తప్పదని జెడ్సీ రవికిరణ్ హెచ్చరించారు. సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో సోమవారం జరిగిన కన్‌స్ట్రక్షన్ అండ్ డిమాలిషన్ (సీఅండ్‌డీ) సమీక్ష సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భవన నిర్మాణ వ్యర్థాల తరలింపు నిర్వహణ బాధ్యతలు రాంకీ, ఎస్ఎస్ఆర్ ఏజన్సీలు చేపట్టాయని, ముషీరాబాద్, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, బేగంపేట సర్కిళ్ల పరిధిలో ఎస్ఎస్ఆర్ ఏజెన్సీ నిర్వహిస్తోందని, ఈ సంస్థ టన్ను వ్యర్థాలను తరలించేందుకు రూ.435 రాంకీ సంస్థ నిర్వహణలో ఉన్న అంబర్‌పేట సర్కిల్‌లో రూ. 408 నిర్ణయించినట్లు తెలిపారు. ఎస్ఎస్ఆర్ ఏజెన్సీ టోల్‌ఫ్రీ నంబరు 18002030033, రాంకీ సంస్థ 18001201159లకు సంప్రదించాలని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ మైత్రేయి, డాక్టర్ జ్యోతిబాయ్, డాక్టర్ వెంకటరమణ, డీఈఈలు మాధవి, శ్రీనివాస్, సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల తీరుపై విమర్శలు

లాలాపేట: లాలాగూడ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత కొన్ని రోజులుగా ముందస్తు సమాచారం లేకుండానే సరఫరాను నిలిపివేస్తున్నారు. ఏదైనా సమస్య వస్తే ఫిర్యాదు చేద్దామని సబ్ స్టేషన్‌కు వెళ్తే అక్కడి అధికారులు తీరు ఘర్షణలకు దారి తీస్తుందంటున్నారు. లాలాగూడ ఇస్తున్న బిల్లులు సరిగ్గా ప్రింట్ రాకపోవడంతో ఎంత చెల్లించాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల పోచయ్యకు వచ్చిన బిల్లులో ఎలాంటి అక్షరాలు కనిపించకపోవడంతో దీనిపై అడిగేందుకు సబ్ స్టేషన్‌కు వెళ్తే నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ప్రజావాణిలో మూడు ఫిర్యాదులు

చిలకలగూడ : సికింద్రాబాద్ జీహెచ్‌ఎంసీ జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మూడు ఫిర్యాదులు అందినట్లు జెడ్సీ రవికిరణ్ తెలిపారు. వెస్ట్‌మారేడుపల్లిలో రహదారి అధ్వానంగా మారిందని, ఇందిరాపార్కు నిర్వహణ సరిగా లేదని, మరో వ్యక్తిగత ఫిర్యాదు అందినట్లు తెలిపారు. అందిన మూడు ఫిర్యాదులు పురోగతిలో ఉన్నాయని ప్రజా సమస్యల పరిష్కారాల కోసం నిర్వహిస్తున్న ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రూ. 85 లక్షలతో సీసీ రోడ్డు పనులు



పనులు పరిశీలిస్తున్న హేమ

చిలకలగూడ : సీతాఫల్‌మండి డివిజన్ బ్రాహ్మణబస్తీ, మేడిబావి సీతారాంనగర్ ప్రాంతాల్లో రూ. 85 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని కార్పొరేటర్ సామల హేమ తెలిపారు. సోమవారం ఆమె జీహెచ్‌ఎంసీ ఇంజినీర్ కౌషిక్‌తో కలిసి పనులను పరిశీలించి మాట్లాడారు. అభివృద్ధి, నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అంతర్గత రహదారులు గుంతలు పడి పాడైపోయావని, వాటి స్థానంలో దశలవారీగా నూతన రోడ్లను నిర్మించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. శ్రీనివాసనగర్‌లో అంతర్గత రహదారుల నిర్మాణానికి టెండరు ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాంగోపాల్‌పేట్: ఓయూ సబ్‌స్టేషన్ పరిధిలోని ఫీడర్ల మరమ్మతుల కారణంగా సరఫరాలో అంతరాయం ఉంటుందని సీబీడీ ప్యారడైజ్ ఏడీఈ ఒక ప్రకటనలో తెలిపారు. ఉ. 10 గం. నుంచి మ. 12 వరకు మెట్టుగూడ ఫీడర్ పరిధిలోని మెట్టుగూడ పార్కు, రైల్వే క్లబ్, బీఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజ్, అశోక లైబ్రరీ, బొందలగడ్డ, కృపా అపార్ట్‌మెంట్, స్కైలాబ్ హోటల్ ప్రాంతాలు. ఉ.11 గంటల నుంచి మ. ఒంటి గంట వరకు కేశవనగర్ ఫీడర్ పరిధిలోని కేశవనగర్, స్కైలాబ్ హోటల్, సువర్ణ అపార్ట్‌మెంట్, రైల్వే వాటర్ వర్క్స్ ప్రాంతాలు. మ. 2 గంటల నుంచి సా. 4 గంటల వరకు రవీందర్‌నగర్ ఫీడర్ పరిధిలోని రవీందర్‌నగర్, మోడల్ స్కేల్, పీడీ ధోబీఘాట్, ఈఎఫ్ఎల్, మాణికేశ్వరీనగర్ ప్రాంతాలు. మ. 2.30 నుంచి సా. 4.30 వరకు వడ్డెరబస్తీ, లేన్ నంబర్–1 నుంచి 12 వరకు, మ. 3 గంటల నుంచి సా. 5 గంటల వరకు ఆర్టీసీ ఫీడర్ పరిధిలోని ఆర్టీసీ ఆస్పత్రి, ఓయూ రోడ్‌లలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశ ప్రజలకు భద్రత

ఉస్మానియా యూనివర్సిటీ: కాంగ్రెస్ పార్టీతోనే దేశ ప్రజలకు భద్రతని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. సోమవారం ఓయూ లైబ్రరీ ఎదుట ప్లకార్డు ప్రదర్శిస్తూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్‌జోడో న్యాయ యాత్రకు సంఘీభావం తెలిపిన అనంతరం మాట్లాడారు. యాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేని బీజేపీ దాడులు చేయించడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. ఎన్ని కుట్రలు చేసినా రాబోవు ఎన్నికల్లో అధికారం కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఉదయ్‌కుమార్, సుమన్‌గౌడ్ పాల్గొన్నారు.

'ఫుడ్‌సేఫ్టీ'పై అవగాహన ఉండాలి



సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

సనత్‌నగర్: ఆహార భద్రతపై రెస్టారెంట్ల నిర్వాహకులు అవగాహన ఉండాలని జీహెచ్ఎంసీ ఆరోగ్య విభాగ అధికారి బాలాజీ రాజు అన్నారు. నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఆర్ఏఐ) హైదరాబాద్ చాప్టర్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆహార భద్రతా విభాగం, ఎఫ్ఎస్ఎస్ఏఐకి చెందిన ఫోస్టాక్ (ఎఫ్ఓఎస్‌టీఏసీ)లతో కలిసి ఆహార భద్రత శిక్షణ–అవగాహనపై సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బేగంపేటలోని ఐహెచ్ఎం శ్రీశక్తిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శానిటరీ–హైజీనిక్ పద్ధతులపై 100 మంది ఫుడ్ హ్యాండర్లకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా బాలాజీ రాజు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఫుడ్ సేఫ్టీ నిబంధనలను పాటించాలన్నారు. ఇలాంటి శిక్షణ గ్రేటర్ పరిధిలో ఆహార భద్రతను మెరుగుపర్చడానికి దోహదం పడుతుందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మెరుగైన ఆహార భద్రతా ప్రమాణాల కోసం ఎన్ఆర్ఏఐతో కలిసి పని చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఏఐ హైదరాబాద్ చాప్టర్ ప్రెసిడెంట్ సంపత్ తుమ్మల, ఎఫ్ఎస్ఎస్ఏఐ దేశ డైమండ్ ట్రైనర్ డాక్టర్ పురుషోత్తం, మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడు శంకర్ కృష్ణమూర్తి, కవితా మంత, ఫైసల్ తయబ్బాలి పాల్గొన్నారు.

వర్గీకరణకు ఏకమవుదాం

ఉస్మానియా యూనివర్సిటీ: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు కోసం మాదిగలు, మాదిగ ఉపకులాలు ఏకమవుదామని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ న్యూ సెమినార్ హాల్లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మేడి రమణ నేతృత్వంలో జరిగిన సదస్సుల్లో రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య హాజరై మాట్లాడారు. ఈ నెల 29న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ్, రాజేష్, అఖిల్, అభిలాష్, శ్రీనివాస్, వెంకట్ పాల్గొన్నారు.

స్వచ్ఛమైన నీటితోనే సంపూర్ణ ఆరోగ్యం



సనత్‌నగర్: స్వచ్ఛమైన నీటితోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ వైద్య నిపుణులు సీఎల్ వెంకట్రావ్ అన్నారు. సోమాజీగూడలోని ఓ హోటల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆల్కవిజ్ పేరుతో తీసుకొచ్చిన ఆల్కలిన్ నీటిని నగరానికి చెందిన రవిప్రకాష్‌తో కలిసి సోమవారం ఆయన మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎల్ వెంకట్రావ్ మాట్లాడుతూ.. మానవుడు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలను అత్యధిక శాతం నీటి కారణంగానే ఏర్పడుతున్నాయని అన్ని పోషకాలతో కూడిన ఆల్కలిన్ వాటర్‌ను తాగడం ద్వారా ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు.

ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ప్రారంభించండి

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి ప్రక్రియను ప్రారంభించాలని ఓయూలోని నిరుద్యోగులు సీఎం రేవంత్‌రెడ్డిని సోమవారం ఓ ప్రకటనలో కోరారు. ఆలస్యం చేయకుండా టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యులను నియమించాలని ఉద్యోగాల భర్తీకి గతంలో జరిగిన పరీక్షల ఫలితాలను విడుదల చేసి ఇంటర్వ్యూలను చేపట్టాలన్నారు. ప్రధానంగా గ్రూప్–4, గురుకుల పోస్టుల ఫలితాలను వెల్లడించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి రెండు నెలల గడుస్తున్నా ఉద్యోగాల భర్తీపై ఊసేలేదని ఇతర పనులపై ఉన్న ఆసక్తి ఉద్యోగాల భర్తీపై కూడా చూపాలని విజ్ఞప్తి చేశారు.

26 నుంచి సీఎం కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్

రసూల్‌పురా: తిరుమలగిరి ఫుట్‌బాల్ మైదానంలో ఈ నెల 26 నుంచి యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సీఎం కప్ నాకౌట్ ప్రైజ్ మనీ ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారత ఫుట్‌బాల్ మాజీ కెప్టెన్ విక్టర్ అమల్‌రాజ్ మాట్లాడారు. గతంలో కంటోన్మెంట్ నుంచే కాక జంటనగరాల నుంచి ఎందరో క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ, ఒలింపిక్ ఫుట్‌బాల్ క్రీడలకు ప్రాతినిధ్యం వహించారని తిరిగి ఫుట్‌బాల్ క్రీడకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ఫుట్‌బాల్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. అంతర్జాతీయ క్రీడాకారుడు ప్రతాప్ శీలన్ మాట్లాడుతూ.. యువత పెడద్రోవ పట్టకుండా ఇలాంటి క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు వి. జైప్రకాష్ మాట్లాడుతూ.. బొల్లారం, అమ్ముగూడ, కౌకూరు, తిరుమలగిరి, కంటోన్మెంట్ నుంచి ఫుట్‌బాల్‌కు ఎంతో ఆదరణ ఉండేదని ఎందరో ఒలింపియన్లు కంటోన్మెంట్‌లో ఉన్నారన్నారు. ఫుట్‌బాల్ క్రీడాకారులు రేమాండ్ హార్‌హాడ్, జాన్ రోడ్రిగ్స్, బెర్నార్డ్, మైకేల్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

రాంగోపాల్‌పేట్: అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా సోమవారం మారుతి వీధిలోని సంజన ప్లే స్కూల్‌లో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రాముడు, లక్ష్మణుడు, సీత, హనుమంతుడి వేషధారణల్లో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు అలరించాయి. సాంప్రదాయ నృత్యాలను ప్రదర్శిస్తూ రామయణంలోని వివిధ ఘట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ శారద, అతిథులుగా ప్రొఫెసర్ ఎంఆర్ వెంకట్రావ్, రామ్మోహన్‌రావు, శ్యామల ప్రకాశరావు పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక



లాలాపేట: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ ఎస్ఎల్. శ్రీనివాసులు గౌడ్ సోమవారం గాంధీ భవన్‌లో ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ లీగల్ వ్యవహారాలపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న నామినేటెడ్ పోస్టుల్లో లీగల్ సెల్ ద్వారా పార్టీకి చాలా కాలంగా సేవలందిస్తున్న తమ లాంటి వారికి అవకాశం కల్పించేలా చూడాలని కోరారు.